గిరిజన సంక్షేమానికి కృషి

- రూ.234 కోట్లతో 175 రోడ్ల నిర్మాణం
- రూ. 528.44కోట్లతో 1,219 అభివృద్ధి పనులు
- గణతంత్ర వేడుకల్లో ఐటీడీఏ పీవో అంకిత్

వేడుకల్లో మాట్లాడుతున్న పీవో అంకిత్

ఏటూరునాగారం, జనవరి 26: గిరిజన తెగలను విద్యా, వైద్య రంగాల్లో అభివృద్ధికి కృషి చేస్తూ ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు ఐటీడీఏ ద్వారా చర్యలు చేపడుతున్నట్లు పీవో అంకిత్ తెలిపారు. ఐటీడీఏ కార్యాలయం ఆవరణలో శుక్రవారం గణతంత్ర వేడుకల్లో ఆయన పాల్గొని ప్రసంగించారు. మేడారం మహా జాతరకు రూ.75 కోట్లతో ప్రతిపాదనలు పంపించి పనులు చేస్తున్నట్లు పేర్కొన్నారు. గిరిజనులకు వైద్యం అందించేందుకు మూడు సామాజిక ఆరోగ్య కేంద్రాలు, 22 పీహెచ్‌సీలు, 128 ఉప ఆరోగ్య కేంద్రాలు నడుస్తున్నాయని,1,473 మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి 70వేల మందికి స్క్రీనింగ్ పరీక్షలు చేసినట్లు వివరించారు. గిరిజన సంక్షేమ ఇంజినీరింగ్ విభాగం ద్వారా 1,219 పనులను రూ. 528.44 కోట్లతో చేపట్టి, 1,055 పనులు పూర్తి చేసినట్లు తెలిపారు. రూ. 5 కోట్లతో నీతి అయోగ్ ద్వారా 117 అంగన్‌వాడీ కేంద్రాలను మరమ్మతు చేసినట్లు వివరించారు. రూ.7 కోట్లతో 44సబ్ సెంటర్ భవనాలు నిర్మిస్తున్నామని, ఇందులో 35 పనులు పూర్తి చేసినట్లు వివరించారు. ఎస్‌టీఎస్‌డీఎఫ్ కింద 175 రోడ్ల పనులకు రూ. 234 కోట్లు మంజూరు కాగా, 159 పనులు పురోగతిలో ఉన్నట్లు తెలిపారు. రూ. 1.12 కోట్లతో 8 బర్త్ వెయిటింగ్ హాల్స్ నిర్మిస్తున్నట్లు వివరించారు. ట్రైకార్ ద్వారా రెండేళ్లలో రూ. 55 కోట్లతో ఆర్థికాభివృద్ధి యూనిట్లు మంజూరు కాగా, రూ. 8కోట్ల సబ్సిడీని 956 యూనిట్లకు విడుదల చేసినట్లు పేర్కొన్నారు. ఈ ఏడాది జాబ్‌మేళలో 526 మంది నిరుద్యోగులకు వివిధ కంపెనీల్లో ఉపాధి అవకాశాలు కల్పించినట్లు తెలిపారు.జీసీసీ ద్వారా రూ.5.23లక్షల విలువ చేసే అటవీ ఉత్పత్తులు, రూ.23 కోట్ల విలువ చేసే వ్యవసాయ ఉత్పత్తులు సేకరించినట్లు వివరించారు. గిరిజన సహాయ నిధి ద్వారా రూ. 51.17లక్షలను 476 మందికి అందించినట్లు తెలిపారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో 53, 292 మంది రైతులకు 1.47లక్షల ఎకరాలకు పట్టాలు ఇచ్చినట్లు తెలిపారు. ఐటీడీఏ పరిధిలో గిరిజన ఆశ్రమ పాఠశాలలు, గురుకుల పాఠశాలల్లో చదువుతున్న 38 వేల మంది విద్యార్థులకు ఉచిత విద్యను అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏపీవో వసంతరావు, డీడీ పోచం, ఎస్డీసీ వెంకన్న, గిరిజన సంక్షేమశాఖ ఈఈ హేమలత, ఏవో దామోదర్ స్వామి, మేనేజర్ శ్రీనువాస్, డిప్యూటీ డీఎంహెచ్‌వో క్రాంతి కుమార్, జీసీసీ డీఎం ప్రతాప్‌రెడ్డి, అధికారులు, ఉద్యోగులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉత్తమ ఉద్యోగులకు అవార్డులు అందజేస్తున్న జీఎం శ్రీనివాసరావు

ఉత్పాదకత పెరుగుదలకు కృషి చేయాలి

భూపాలపల్లి సింగరేణి ఏరియా జీఎం శ్రీనివాసరావు

భూపాలపల్లి రూరల్, జనవరి 26: రక్షణతో కూడిన ఉత్పత్తి, ఉత్పాదకత పెరుగుదలకు సింగరేణి అధికారులు, కార్మికులు కృషి చేయాలని భూపాలపల్లి ఏరియా జీఎం బళ్లారి శ్రీనివాసరావు అన్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలోని సింగరేణి కార్యాలయంలో ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. సుపరిపాలనే లక్ష్యంతో భిన్నత్వంలో ఏకత్వాన్ని సాధించేందుకు అంబేద్కర్ కృషి చేశారని, దూర దృష్టితో భారత రాజ్యాంగాన్ని రచించారన్నారు. అనంతరం ఉత్తమ ఉద్యోగులకు అవార్డులు, ప్రశంసా పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ఏరియా అధికార ప్రతినిధి అజ్మీరా తుకారాం, సింగరేణి అధికారులు, కార్మికులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PLOTS FOR SALE

★అతి తక్కువ ధరలో ప్లాట్లు.. 121 చ.గజాల ప్లాటు రూ. 2,40,000/- యాదగిరి గుట్ట దగ్గర @ ఆలేరు (EMI కలదు) స్పాట్ రిజి||-100% వాస్తు, ఫెన్సింగ్, గేటు, సెక్యూరిటి కలదు. సెల్: 9030769178
NTW-323116

HOUSE FOR SALE

★ WGL, కొత్తవాడ, లక్ష్మీగార్డెన్స్ ఫంక్షన్ హాల్ దగ్గర గ్రౌండ్‌ఫ్లోర్ :1 - సింగిల్ బెడ్ రూం & 1- డబుల్ బెడ్‌రూం, 1st ఫ్లోర్ 2-పోర్షన్స్, డబుల్‌బెడ్ రూమ్, పెంట్‌హౌస్ 1 - డబుల్ బెడ్‌రూం, పార్కింగ్ సౌకర్యం, గ్రౌండ్‌ఫ్లోర్ 1 కార్ & 3 బైక్స్, సెల్ : 9704643450/9652979107
KMM-10571

★ WGL, కొత్తవాడ, లక్ష్మీగార్డెన్ ఫంక్షన్ హాల్ దగ్గర గ్రౌండ్‌ఫ్లోర్ విత్ పార్కింగ్, 3- కార్స్ పార్కింగ్ & 10 బైక్స్ పార్కింగ్, గ్రౌండ్ ఫ్లోర్ 2 డబుల్ బెడ్ రూమ్స్, 1st ఫ్లోర్ - 3 డబుల్ బెడ్‌రూమ్స్, IInd ఫ్లోర్ -3 డబుల్ బెడ్‌రూమ్స్ సెల్ : 9704643450/9652979107
KMM-10570

HOSTEL FOR SALE

★సుబేదారి నందు గల గర్ల్స్ హాస్టల్ ఫర్నిచర్‌తోని అమ్మబడును. హాస్టల్లో ఉండి వంట చేయుటకు వంట మనిషి కావలెను. (లేడీస్). సంప్ర. సెల్: 8328620934
NTW-323251

CHANGE OF NAME

★I, VALUSA VASAVI (Old Name), R/o. H.No. 16-4-840/c, Shivanagar, Warangal, hereby declare that, I have changed my name as CHERALA VASAVI (New name).
NTW-00

CHANGE OF NAME

★I, MATTA ADITH REDDY, S/o. M KARTHEEK REDDY, R/o. H.No. 6-2-41, Kakaji Colony, Hanmakonda Dist., T.S., Have Changed My Name as MATTA AADITH REDDY, S/o. M KARTHEEK REDDY.
NTW-5687

CHANGE OF NAME

★I, MATTA ARADYA SIRI REDDY, D/o. M KARTHEEK REDDY, R/o. H.No. 6-2-41, Kakaji Colony, Hanmakonda Dist., T.S., Have Changed My Name as MATTA AARADHYA SIRI REDDY, D/o. M KARTHEEK REDDY.
NTW-5686

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA	WARANAGAL
9182777563	9182777556
9182777618	9182777557
9182777213	9182777558

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565


కృష్ణకాలనీ : భూపాలపల్లిలో స్వాతంత్ర్య సమరయోధులను సన్మానిస్తున్న కలెక్టర్ భవేశ్ మిశ్రా, ఎస్పీ కిరణ్ ఖారే, జెడ్పీ చైర్‌పర్సన్ జక్కు శ్రీహర్షిణి, ఎమ్మెల్యే గండ్ర సత్య నారాయణరావు తదితరులు

ములుగులో నిర్వహించిన వేడుకల్లో విధి నిర్వహణలో విశిష్ట సేవలందించిన ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందజేస్తున్న కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పీ శబరీష, అడిషనల్ కలెక్టర్ శ్రీజ తదితరులు

వేగంగా అభివృద్ధి

- ప్లాస్టిక్ రహిత మేడారం జాతరను జరుపుకోవాలి
- ములుగు, భూపాలపల్లి జిల్లాల కలెక్టర్లు త్రిపాఠి, భవేశ్ మిశ్రా
- ఘనంగా గణతంత్ర వేడుకలు
- అంబరాన్నంటిన సంబురాలు
- జాతీయ జెండాను ఆవిష్కరించిన కలెక్టర్లు, అధికారులు
- ఆకట్టుకున్న విద్యార్థుల నృత్యాలు
- ఉత్తమ ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందజేత

ములుగు, జనవరి26 (నమస్తేతెలంగాణ)/ కృష్ణకాలనీ : ములుగు, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల్లో శుక్రవారం 75వ గణతంత్ర దినోత్సవం ఘనంగా జరిగింది. ములుగులోని బండారుపల్లి రోడ్డులో తంగేడు మైదానం, భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియంలో చేపట్టిన వేడుకలు ఆకట్టుకున్నాయి. ఉదయం 9 గంటలకు రెండు జిల్లాల కలెక్టర్లు ఇలా త్రిపాఠి, భవేశ్ మిశ్రా సభా ప్రాంగణానికి చేరుకొని స్వాతంత్ర్య సమరయోధులు, అమరవీరులు, భారత రాజ్యాంగ రూపకర్తలకు జోహార్లు అర్పించారు. పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించి జాతీయ జెండాను ఆవిష్కరించారు. స్వాతంత్ర్య సమరయోధులు మేరుగు భావనా రుషి, దిందిగాల చంద్రలింగం, వెంగల రుక్కమ్మ, బుర్ర రాజవీరును భూపాలపల్లి జడ్పీ చైర్‌పర్సన్ జక్కు శ్రీహర్షిణీ రాకేశ్, ఎస్పీ కిరణ్‌ఖారే, డీఎఫ్‌వో వసంత, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు శాలువాలతో సన్మానించారు. అలాగే కులాంతర వివాహం చేసుకున్న 4 జంటలకు ప్రభుత్వం నుంచి విడుదలైన రూ.2లక్షలను అందజేశారు. ఇరు జిల్లాలో వివిధ శాఖల్లో పనిచేస్తూ ఉత్తమ ఉద్యోగులుగా ఎంపికైన వారికి ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్లు ఆయా జిల్లాల్లో జరిగిన అభివృద్ధిపై మాట్లాడారు. ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికైన నూతన ప్రభుత్వం రెండు రోజుల వ్యవధిలోనే ప్రజాసంక్షేమం, అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పలు పథకాలు అమలు చేసిందన్నారు. ములుగు జిల్లాలో రాజీవ్ ఆరోగ్యశ్రీ వైద్య సాయాన్ని ప్రభుత్వం రూ.10లక్షలకు పెంచి మెరుగైన సేవలు అందిస్తుందని, 430 మందికి 565 రకాల వైద్య సేవలకు రూ.86,70,921 లబ్ధి చేకూరిందన్నారు. జయశంకర్ జిల్లాలో 8,33,898 మహిళలు, ట్రాన్స్ జెండర్లు ఉచిత ప్రయాణం చేయగా, వారికి రూ. 3,22,90,820 జీరో టికెట్లు అందించామన్నారు.

ములుగు రూరల్ : జాతీయ జెండాను ఎగురవేస్తున్న మంత్రి సీతక్క

ప్లాస్టిక్ రహిత జాతరకు కృషి

మేడారం సమ్మక్క-సారలమ్మ జాతరను ప్లాస్టిక్ రహితంగా నిర్వహించేందుకు కృషి చేస్తున్నట్లు కలెక్టర్ ఇలా త్రిపాఠి వివరించారు. ప్రభుత్వం రూ. 75 కోట్ల నిధులు మంజూరు చేసిందని, జాతరకు సుమారు 1.50 కోట్ల మంది భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున మరో రూ. 30 కోట్లను కేటాయించిందన్నారు. వేడుకల్లో ములుగు, భూపాలపల్లి జిల్లాల అదనపు కలెక్టర్లు శ్రీజ, వేణుగోపాల్, వెంకటేశ్వర్లు, ఎస్పీ శబరీష, అడిషనల్ ఎస్పీ నరేశ్ కుమార్, అసిస్టెంట్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, జడ్పీ సీఈవో విజయలక్ష్మి, ఇతర శాఖల అధికారులు, నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు. కాగా, వివిధ శాఖల అధికారులు స్టాల్స్ ఏర్పాటు చేయగా కలెక్టర్లు, ప్రజాప్రతినిధులు ప్రారంభించి తిలకించారు. ఆయా జిల్లాల ఎస్పీల ఆధ్వర్యంలో పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారు.

ఆరు గ్యారెంటీలు అమలు చేయాలి

- మాజీ ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి

కృష్ణకాలనీ, జనవరి 26: కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే 100 రోజుల్లో ఆరు గ్యారెంటీలను క్రమం తప్పకుండా అమలు చేస్తామని హామీ ఇచ్చిందని, ఈ మేరకు వాటిని అమలుచేసి, ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ భూపాలపల్లి అర్బన్ అధ్యక్షుడు కటకం జనార్దన్ పటేల్ ఆధ్వర్యంలో నిర్వహించి గణంతంత్ర వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. రాజకీయ వ్యవస్థలో కక్ష సాధింపు చర్యలు మంచివి కాదని పాలకులు గుర్తుంచుకోవాలన్నారు. బీఆర్ఎస్ ఫ్లెక్సీలపై ఇతర పార్టీల ఫ్లెక్సీలు పెడుతూ, గతంలో వేసిన శిలాఫలకాలను కూల్చివేయడం, ఆలయాలపై రాజకీయాలు చేయడం, ప్రజల ఆలోచన విధానాలను పక్కనబెట్టి ద్వేషించడం, దూషించడం, అక్రమ కేసులు పెట్టిస్తూ బెదిరింపులకు గురిచేయడం వంటివి చేస్తూ అల్ప సంతోషాన్ని పొందుతున్నారన్నారు. దీనిని నియోజకవర్గ ప్రజలు గమనిస్తున్నారని పేర్కొన్నారు. అనంతరం జిల్లా కేంద్రంలోని ప్రధాన్ దవాఖాన చైర్మన్ తౌటం ప్రభాకర్ తల్లి కిష్టమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, బాధిత కుటుంబ సభ్యులను వెంకటరమణారెడ్డి పరామర్శించారు. కార్యక్రమంలో భూపాలపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ సెగ్గం వెంకటరాణి, జడ్పీ వైస్ చైర్మన్ కళ్లెపు శోభా రఘుపతిరావు, ఎంపీపీ లావణ్యా విద్యాసాగర్‌రెడ్డి, కౌన్సిలర్లు, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జెండా వందనం చేస్తున్న వెంకటరమణారెడ్డి

డీఎంహెచ్‌వోపై అడిషనల్ కలెక్టర్ ఆగ్రహం

వైద్య శిబిరం తెరవలేదని అసంతృప్తి

తాడ్వాయి, జనవరి 26: మేడారంలోని టీటీడీ కల్యాణ మండపంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరం నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న డీఎంహెచ్‌వో డాక్టర్ అల్లెం అప్పయ్యపై అడిషనల్ కలెక్టర్ శ్రీజ ఆగ్రహం వ్యక్తం చేశారు. జాతర పరిసరాల్లో శుక్రవారం పర్యటించిన ఆమె దవాఖానను తనిఖీ చేసేందుకు వెళ్లగా తాళాలు వేసి ఉండడంతో అసంతృప్తి వ్యక్తం చేశారు. జాతరలో భక్తుల కోసం ఉచిత వైద్య శిబిరం మూసి ఉండడం ఏమిటని ఫోన్ చేసి ప్రశ్నించారు. జాతర ముగిసే వరకూ వైద్యశిబిరాలు నిర్వహించాలని మంత్రి ఆదేశాలు ఉన్నా నిర్లక్ష్యం ఏమిటని నిలదీశారు. వైద్య సిబ్బంది తీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. మధ్యాహ్నం వరకు శిబిరం తెరిచి భక్తులకు వైద్యసేవలు అందించాలని ఆదేశించారు. వైద్య సేవలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

సౌత్ ఇండియా సైన్స్ ఫేర్‌కు ములుగు విద్యార్థులు

ములుగురూరల్, జనవరి 26: సౌత్ ఇండియా సైన్స్‌ఫేర్‌కు ములుగు జిల్లాకు చెందిన ఇద్దరు విద్యార్థులు ఎంపికైనట్లు జిల్లా సైన్స్ అధికారి అప్పని జయదేవ్ తెలిపారు. ఈ నెల 22 నుంచి 24 వరకు ఆన్‌లైన్‌లో నిర్వహించిన రాష్ట్రస్థాయి సైన్స్‌ఫేర్‌లో ఏటూరునాగారం మండలం రామన్నగూడెం పాఠశాలకు చెందిన మైథిలి, బీ మనీశ్ ప్రతిభ కనబర్చారని, ఈ నెల 28న విజయవాడలో నిర్వహించే ప్రదర్శనలో వారు పాల్గొంటారని జయదేవ్ పేర్కొన్నారు.

ములుగురూరల్: జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు లక్ష్మీనర్సింహారావు, పక్కన జడ్పీ చైర్‌పర్సన్ బడే నాగజ్యోతి

గణపురం: కేటీపీపీ కార్మికుడు కొమురయ్య కుమార్తెలకు రూ.2.06 లక్షల చెక్కు అందజేస్తున్న సీఈ సిద్ధయ్య

ముప్పన్నెల రెపరెపలు

నమస్తే తెలంగాణ నెట్‌వర్క్ : భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని జడ్పీ కార్యాలయంలో జడ్పీ సీఈవో విజయలక్ష్మి, భూపాలపల్లి మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ అనిల్ కుమార్, జిల్లా కార్యాలయాల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు, సంఘాల నాయకులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. జిల్లా సీనియర్ సివిల్ జడ్జి కే జయరాంరెడ్డి, ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి ఎన్ రాంచంద్రరావు, బార్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఎదులాపురం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. ములుగు జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంతో పాటు గాంధీచౌక్ వద్ద, డీసీఎం యూనియన్ ఆధ్వర్యంలో జాతీయ జెండాను రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ ఆవిష్కరించారు. జడ్పీ కార్యాలయం వద్ద జడ్పీ చైర్‌పర్సన్ బడే నాగజ్యోతి జెండాను ఆ విష్కరించారు. ఎస్పీ శబరీష్, ఆర్డీవో సత్యపాల్‌రెడ్డి, దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ జగదీశ్వర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఆయా నియోజకవర్గ కేంద్రాలు, మండలాల్లో జరిగిన కార్యక్రమాల్లో అధికారులు జాతీయ జెండాను ఆవిష్కరించి స్వీట్లు పంపిణీ చేసి దేశం కోసం పోరాడిన మహానాయకుల సేవలను కొనియాడారు. గణపురం మండలంలోని కేటీపీపీలో ప్రమాదవశాత్తు మృతిచెందిన బుర్ర కొమురయ్య కుమార్తెలు అక్షిత, కీర్తనకు రూ. 2.06 లక్షల చెక్కును కేటీపీపీ సూపరింటెండెంట్ సీఈ సిద్ధయ్య అందజేశారు. ఇంజినీర్లు, కార్మికులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

టేకుమట్ల : జెండాకు వందనం చేస్తున్న తహసీల్దార్ రామారావు తదితరులు

గోవిందరావుపేట : గణతంత్ర వేడుకల్లో పాల్గొన్న అధికారులు, ప్రజాప్రతినిధులు

రేగొండ: జాతీయ జెండాతో విన్యాసాలు చేస్తున్న విద్యార్థులు


మంగపేట: జెండా వందనం చేస్తున్న తహసీల్దార్ వీరస్వామి, ఎంపీడీవో సుదర్శన్

యువకుడి బ్యాంక్ అకౌంట్ నుంచి నగదు మాయం

కాటారం, జనవరి 26: ఆన్‌లైన్ మోసగాళ్ల చేతిలో ఓ యువకుడు చిక్కి మోసపోయాడు. అతడి బ్యాంక్ ఖాతా నుంచి రూ.86వేలు మాయమయ్యాయి. బాధితుడి కథనం ప్రకారం మండలంలోని ఇబ్రహీంపల్లి గ్రామానికి చెందిన సిద్ధం సాయికుమార్ ఎయిర్‌టెల్ పేమెంట్ యాప్ నుంచి అమెజాన్ షాపింగ్ సైట్‌లో రూ.86వేలు తనకు తెలియకుండానే కొనుగోలు జరిగినట్లు సెల్‌కు మెస్సేజ్ వచ్చింది. దీంతో అప్రమత్తమై బ్యాంక్ అకౌంట్‌లో డబ్బులు చెక్ చేసుకుంటే ఒకసారి రూ.50వేలు, మరోసారి రూ.36వేలతో అమెజాన్‌లో షాపింగ్ చేసినట్లు గుర్తించాడు. తనకు తెలియకుండానే తన మొబైల్ హ్యాక్ చేసి రూ.86వేల షాపింగ్ చేసిన వారిని గుర్తించి డబ్బులు తిరిగి వచ్చేలా చూడాలని బాధితుడు సైబర్ సెల్‌లో ఫిర్యాదు చేశాడు.

పాలంపేట జీపీ నిధులపై విచారణ

వెంకటాపూర్, జనవరి 26: మండలంలోని పాలంపేట జీపీలో సర్పంచ్ అవకతవకలకు పాల్పడ్డాడని గ్రామస్తుల ఫిర్యాదు మేరకు శుక్రవారం డీఎల్‌పీవో స్వరూపారాణి విచారణ చేశారు. డబ్బులు, అభివృద్ధి పనుల లెక్కలు వారం రోజుల్లోగా చూపించాలని ఆదేశించారు. బుక్స్, ఎంబీ రికార్డులు, మస్టర్లు, ఓచర్లు, లెక్కలు చూపించాలని ఆదేశించారు. ఈ విషయంపై సర్పంచ్ డోలి రజితా శ్రీనివాస్‌ను వివరణ కోరగా.. జీపీ నుంచి ఉపసర్పంచ్, కార్యదర్శులకు తెలియకుండా ఎలాంటి నిధులు విడుదల కావని, తనంటే గిట్టని వారు తమపై ఆరోపణలు చేస్తున్నారని తెలిపారు.

పేదలకు పథకాలందించడమే లక్ష్యం

- భూపాలపల్లి ఎమ్మెల్యే సత్యనారాయణరావు

భూపాలపల్లి రూరల్, జనవరి 26: నిరుపేదలకు ఆరు గ్యారెంటీలను అందించడమే లక్ష్యంగా పని చేస్తానని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. శుక్రవారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. పేదల అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను ప్రకటించిందని, ఇప్పటికే రెండు గ్యారెంటీలను అమలు చేసిందని, త్వరలో మిగతా పథకాలను సీఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో అమలు అమలు చేస్తారని తెలిపారు. నియోజకవర్గ ప్రజల అభివృద్ధి కోసం నిజాయితీగా పనిచేస్తానని పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులకు నోట్‌బుక్స్, పెన్నులు అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

తారురోడ్డు పనులకు శంఖుస్థాపన

గణపురం: మండలంలోని ధర్మరావుపేట గ్రామ శివారు ఓసీ-3లో భూములు కోల్పోయినా రైతులకు నష్టపరిమారం అందేలా సహకరిస్తానని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. శుక్రవారం సాయంత్రం నగరంపల్లి శివారు నుంచి కొండ రాజీపల్లి వరకు సింగరేణి సంస్థ నుంచి విడుదలైన రూ. 2.80 కోట్లతో సీసీ రోడ్డు పనులకు ఆయన శంకుస్థాపన చేసి మాట్లాడారు.

గణపురం: రోడ్డు పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గండ్ర

పాఠశాల అభివృద్ధికి నిధులు

బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు లక్ష్మీనర్సింహారావు

ఏటూరునాగారం, జనవరి 26: పదో తరగతిలో వందశాతం ఫలితాలు సాధించాలని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీనర్సింహారావు కోరారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా శుక్రవారం నిర్వహించిన ఆటల పోటీల్లో విజేతలకు ఆయన బహుమతులు అందించి మాట్లాడారు. పాఠశాల అభివృద్ధికి రూ. 20లక్షలు కేటాయించే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కంప్యూటర్ పరికరాలు, తరగతి గదుల మరమ్మతులు, తాగునీటి సౌకర్యం, క్రీడామైదానం అభివృద్ధికి సహకరిస్తామని తెలిపారు. పాఠశాలకు తక్షణమే మైక్ సెట్టు, సౌండు బాక్సులను కాకులమర్రి ప్రదీప్‌రావు బహూకరించారు. కార్యక్రమంలో ఎంపీపీ అంతటి విజయ, జడ్పీ కోఆప్షన్ సభ్యురాలు వలియాబీ, పీఏసీఎస్ చైర్మన్ కూనూరు అశోక్, వైస్ చైర్మన్ బాలరాజు, బీఆర్ఎస్ నాయకులు సునీల్ కుమార్, రఘు, నర్సయ్య, శేఖర్, లక్ష్మణ్, సర్పంచ్ ఈసం రామ్మూర్తి, హెచ్ఎం సాంబశివరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బహుమతులు అందజేస్తున్న లక్ష్మీనర్సింహారావు

మేడారంలో యువకుడి ఆత్మహత్యా యత్నం

తాడ్వాయి, జనవరి 26: మండలంలోని వనదేవతలు సమ్మక్క, సారలమ్మల గద్దెల ఎదురుగా ఉన్న ప్రధాన ద్వారం వద్ద యువకుడు పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యా యత్నానికి పాల్పడిన ఘటన శుక్రవారం రాత్రి జరిగింది. ఎస్సై శ్రీకాంత్‌రెడ్డి కథనం ప్రకారం.. వరంగల్‌లోని అర్మూఖ బార్ యజమాని తన వద్ద పనిచేస్తున్న సిబ్బంది సతీశ్ తదితరులతో కలిసి శుక్రవారం అమ్మవార్ల దర్శనానికి వచ్చాడు. సతీశ్ చిన్న పొరపాటు చేయడంతో యజమాని మందలించగా, మనస్తాపం చెంది గద్దెల ఎదురుగా ప్రధాన గేట్ వద్దకు వచ్చి వెంట తెచ్చుకున్న పెట్రోల్‌ను ఒంటిపై పోసుకొని నిప్పంటించుకున్నాడు. గమనించిన స్థానికులు, భక్తులు, పోలీసుల సహకారంతో మంటలను ఆర్పి 108 వాహనంలో ములుగు దవాఖానకు తరలించారు. 83శాతం శరీరం కాలిపోయి పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు.

రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో కిచెన్ సెట్ల పంపిణీ

ములుగురూరల్, జనవరి 26: ములుగు జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంత్రి సీతక్క చేతుల మీదుగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో సమకూర్చిన కిచెన్ సెట్లు, దోమతెరలు, రగ్గులను దొడ్ల, మల్యాల గ్రామాలకు చెందిన 50 కుటుంబాలకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్, డీఎంహెచ్‌వో అప్పయ్య, కార్యదర్శి చుంచు రమేశ్, వైస్ చైర్మన్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

గణపురం పీఏసీఎస్ చైర్మన్‌పై అవిశ్వాసం

భూపాలపల్లి రూరల్, జనవరి 26: గణపురం వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు పొరెడ్డి పూర్ణచందర్‌పై పాలకవర్గం సభ్యులు అవిశ్వాస తీర్మానం ప్రతిపాదించినట్లు జిల్లా సహకార ఇన్‌చార్జి అధికారి శైలజ ఒక ప్రకటనలో తెలిపారు. ఫిబ్రవరి 5న ఉదయం 11 గంటలకు సంఘం కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేసి పాలకవర్గ సభ్యులకు నోటీసులు జారీ చేయనున్నట్లు పేర్కొన్నారు.

కేటీకే ఓసీ-3 ఫిట్ సెక్రటరీగా హరికృష్ణ

గణపురం, జనవరి 26: ఐఎ